# దుర్గామాత నిమజ్జనం కోసం క్రేన్లు ఏర్పాటు చేయాలని కోరిన కాంగ్రెస్ నేత వైద్యుల అంజన్ కుమార్

**- దుర్గామాత నిమజ్జనం సందర్భంగా క్రేన్లు ఏర్పాటు చేయాలని కోరుతూ పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ నేడు కరీంనగర్ మున్సిపల్ కమిషనర్‌కి వినతి**



**కరీంనగర్,సెప్టెంబర్30(పీసీడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 66 డివిజన్ల పరిధిలోని సుమారుగా ఒక 300 దుర్గామాత విగ్రహాలను మండపాలు ఏర్పాటు చేయడం జరిగింది. నవరాత్రులు ఎంతో భక్తిశ్రద్దలతో పూజలు చేయడం జరుగుతుంది ఇంతటి విశిష్టత కలిగిన దుర్గ మాత విగ్రహాలను చింతకుంట మరియు కొత్తపెల్లి ప్రాంతాలలో క్రేన్లు ఏర్పాటు చేయకపోవడం వలన నిమర్జనం చేయడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, దుర్గామాత విగ్రహాలను అక్టోబర్ 2, అక్టోబర్ 3న, మరియు అక్టోబర్ 4వ తేదీ శనివారం రోజు ఇలా మూడు రోజులు పలు ప్రాంతాలకు సంబంధించిన దుర్గామాత విగ్రహాలను నిమజ్జనం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా కొత్తపెల్లి మరియు చింతకుంట ప్రాంతాలలో దుర్గామాత నిమజ్జనం కోసం క్రేన్లు మరియు లైట్లు ఏర్పాటు చేయాలని పీసీసీ కార్యదర్శి సీనియర్ కాంగ్రెస్ నేత వైద్యులు అంజన్ కుమార్ నేతృత్వంలో పలువురు యూత్ కాంగ్రెస్ నేతలతో కలిసి కమిషనర్ గారికి అందజేసిన వినతిపత్రం ద్వారా కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ ఐ ఏ ఎస్, భవాని మాత భక్తుల కోరిక మేరకు ఎలాంటి అసౌకర్యాలు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని నిమజ్జన ప్రాంతాలలో క్రేన్ ఏర్పాటు చేస్తామని తెలిపినట్టుగా అంజన్ కుమార్ అన్నారు. అంజన్ కుమార్ తో కాంగ్రెస్ నేతలు ఎండి ఇమ్రాన్, వీర దేవేందర్ పటేల్, అరుణ్ కుమార్ రేగొండ సందీప్ సిరిపురం మనోజ్ రమేష్ శ్రీనివాస్ హరీష్ ఇమ్రాన్ ఘని మరియు భవాని భక్తులు శంకర్ శివనాద్ శ్రావణ్ రాకేష్ సాయి అఖిల్ హరి తదితరులు ఉన్నారు.

# ఎంపీడీవోగా ఎంపికైన నరేష్‌ను అభినందించిన ఎమ్మెల్యే...



**తిమ్మాపూర్, సెప్టెంబర్ 30(పీసీడబ్ల్యూ న్యూస్):**టీజీపీఎస్ గ్రూపు -1 ద్వారా ఎంపీడీవోగా ఎంపికై సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం పొందిన రామడుగు మండలం రుద్రారం గ్రామానికి చెందిన నాగం నరేష్ ను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభినందించారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా కలిసేందుకు విచ్చేసిన నరేష్ కు ఆయన శాలువా కప్పి సన్మానించారు. ప్రస్తుతం పోలీసుశాఖలో ఆర్ఎస్ఐ గా నిజామాబాద్ జిల్లాలో పని చేస్తున్న నరేష్ గ్రూపు-1 పరీక్ష రాసి ఎంపీడీవోగా ఎంపికయ్యారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నరేష్ తోపాటు ఆయన తండ్రి లక్ష్మిరాజం, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బండ శ్రీనివాస్, డీహెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షుడు గంగిపల్లి శంకర్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు. రుద్రారం గ్రామానికి చెందిన నాగం లక్ష్మిరాజం-నర్సమ్మ దంపతుల కుమారుడైన నరేష్ కు ముగ్గురు అక్కలు కూడా ఉన్నారు.

# వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

- **కార్యకర్తలకు అండగా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్**







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంవట్ పల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పర్యటనలో భాగంగా గౌరెకల్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు సూర్ రెడ్డి కుమారుడు సుప్రసన్నరెడ్డికి ఇటీవల రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ విషయం తెలుసుకొని వారిని పరామర్శించారు. తదనంతరం పల్వట్ల గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అగపు సుభాష్ కుమారుడు మరిణించిన విషయం తెలుసుకొని వారి కుంటుంబని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ వెంట మండల నాయకులు, మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీరావు,మాజీ రైతు బంధు అధ్యక్షులు అశోక్ గౌడ్, సుభాష్ గౌడ్,సుభాష్,మారుతి రావు,మధు,శ్రీనివాస్ గౌడ్,నరేష్ గౌడ్,రాజేశ్వర్ గౌడ్,మల్లయ్య, వీరేశం,బాలాజిరావు,ప్రకాష్,జాన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **దుర్గ భవాని మాత పూజలో పాల్గొన్న చంటి క్రాంతి కిరణ్.** ఆందోల్ నియోజకవర్గం ఆందోల్ మండల్ ఎర్రవరం గ్రామంలో దుర్గభవానికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్. ఈ కార్యక్రమంలో వారితోపాటు నియోజకవర్గ సీనియర్ నాయకుడు జైపాల్ రెడ్డి,ఆందోల్ మాజీ ఎంపీపీ బాలయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లింగంగౌడ్, మండలం తాజా మాజీ సర్పంచులు, తాజా మాజీ ఎంపీటీసీలు మండల నాయకులతోపాటు గ్రామ నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం...

- **హాజరైన డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్..**
- **ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటిస్తాం: సిరాజ్ హుస్సేన్**





**కరీంనగర్,సెప్టెంబర్30(పీసీడబ్ల్యూ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి, నామినేషన్, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజు హుస్సేన్ హాజరయ్యారు. ఎలక్షన్ కమిషన్ విధించిన నిబంధనలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా పాటిస్తామని రూల్స్ ఎట్టి పరిస్థితుల్లో బ్రేక్ చేయబోమని సిరాజు హుస్సేన్ సమావేశంలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థులు ఎలక్షన్ కమిషన్ నిబంధనలు పాటించేలా కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలకు లోబడే ప్రచారము ఇతర కార్యక్రమాలు నిర్వహించేలా ప్రత్యేకంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. జిల్లాలో రెండు విడతల్లో జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు, రెండు విడతల్లో గ్రామ పంచాయతీ లకు( సర్పంచ్, వార్డు సభ్యులు)ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారు. మొత్తం నాలుగు విడతల్లో జిల్లాలో ఎన్నికలు ముగుస్తాయన్నారు. అనంతరం పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మడుపు మోహన్ మరియు వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.


# స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధమైన బీజేపీ...

- **బిజెపి ముఖ్య నేతలతో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సమావేశం.**
- **నేడు కరీంనగర్ కు రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు.**
- **స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం..**
- **బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.**



**కరీంనగర్,సెప్టెంబర్30(పీసీడబ్ల్యూ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటి చెప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం మంగళ వారం రోజునబిజెపి ముఖ్య నేతలతో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి అభివృద్ధి పనులపై విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అధికారం లోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రశ్నించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత పాలన పై ప్రజలకు వివరించాలని తెలిపారు. పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయడానికి బుధవారం రోజున రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కరీంనగర్ కు వస్తున్నారని ఆయన తెలిపారు.

# అనంతోజు పద్మ శ్రీ రచించిన బతుకమ్మ పాటల పల్లకి పుస్తకాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్,సెప్టెంబర్30(పీసీడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ వాస్తవ్యురాలు అనంతోజు పద్మ శ్రీ రచించిన బతుకమ్మ పాటల పల్లకి పుస్తకాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ జానపదుల హృదయ స్పందనను పాటల రూపంలో రచించి 'బతుకమ్మ పాటల పల్లకి' పుస్తకాన్ని వెలువరించిన కవియిత్రి అనంతోజు పద్మశ్రీ అభినందనీయురాలన్నారు.. తెలంగాణ ప్రాంతీయ సంస్కృతిని పద్మశ్రీ అద్భుతంగా అక్షరబద్ధం చేశారని, తెలంగాణ సంప్రదాయాలకు పట్టం కట్టే ఇటువంటి మరిన్ని రచనలు చేయాలని సూచించారు. కవయిత్రి కుటుంబ సభ్యులు జూపాక మల్లేశం, శాలిని, శ్రీజ తదితరులు పాల్గొన్నారు

# "హైదరాబాదులో ట్రెజరీస్,అకౌంట్స్ డైరెక్టర్ కె.ఎస్.ఆర్.సి మూర్తి రిటైర్మెంట్ యునైటెడ్ టీం అభినందనలు"



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్30(పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాదులో ట్రెజరీ మరియు అకౌంట్స్ డైరెక్టర్గా పని చేసిన కే ఎస్ ఆర్ సి మూర్తి రిటైర్మెంట్ సందర్భంగా ఘనంగా అభినందనలు అందుకున్నారు. ఈ సందర్భంగా యునైటెడ్ తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫర్ మైనారిటీస్ యునైటెడ్ టీం వారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ మూర్తి గారి పదవి విరమణ ఆయన జీవితంలో ఒక మైలురాయి, ఆయన భవిష్యత్తు, జీవితం, ఆరోగ్యంతో, ఆనందంతో, మరుపు రాని క్షణాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మూర్తి గారి సేవలు కృషి మరియు నీ భద్రతను విస్మరించుకుంటూ, ఆయనకు ఘనమైన గౌరవం అందజేశారు.

# "పురాణ నిధి" యాప్ ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్...

**- మంగళంపల్లి వేణుగోపాలశర్మ, పురాణం మహేశ్వర శర్మ**

**- మహాశక్తి అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**



**కరీంనగర్,సెప్టెంబర్30(పీసీడబ్ల్యూ న్యూస్):**దేవతా స్తోత్రాలతోపాటు పురాణ గాథలన్నీ సామాన్యులకు సైతం అర్ధమయ్యేలా అందించేందుకు రూపొందించిన 'పురాణ నిధి' యాప్ ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు ఆవిష్కరించారు. విజయ దశమి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతి ఏటా కరీంనగర్ లో పురాణ పండితులు మంగళంపల్లి వేణుగోపాలశర్మ, గణేశ్ నగర్ శివాలయ ప్రధాన అర్చకులు పురాణం మహేశ్వర శర్మ మౌన వ్రతం చేపట్టడం, వారి నివాసాలకు వెళ్లి ఆశీర్వాదం తీసుకోవడం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆనవాయితీ. అందులో భాగంగా ఈరోజు వారి వద్దకు వెళ్లిన బండి సంజయ్ అక్కడ కొలువైన అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా పురాణం మహేశ్వర శర్మ రూపొందించిన 'పురాణ నిధి' యాప్ ను బండి సంజయ్ ఆవిష్కరించారు. పౌరాణిక శాస్త్రాలు, గాథలు సామాన్యులకు సైతం అర్ధమయ్యేలా యాప్ లో పొందుపర్చడం గొప్ప విషయమన్నారు. అట్లాగే దేవతలు, హిందూ శాస్త్రాలకు సంబంధించి సామాన్యుల్లో నెలకొన్న అనేక సందేహాలను సైతం ఈ యాప్ ద్వారా నివృత్తి చేస్తుండటం సంతోషించదగ్గ పరిణామమన్నారు. హైందవ సంస్కృతిని నేటి తరానికి మరింత చేరువ చేసేందుకు మంగళంపల్లి వేణుగోపాలశర్మ, పురాణం మహేశ్వర శర్మ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. మరోవైపు దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవార్ల ఆలయంలో ప్రత్యేక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉత్సవాల్లో భాగంగా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కొద్దిసేపటి క్రితం మహాశక్తి అమ్మవార్ల ఆలయానికి విచ్చేశారు. ఆలయ నిర్వాహకులు సాదర స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పల్లకీ సేవలో బండి సంజయ్ పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ





**చిట్యాల సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం జూకల్ గ్రామంలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. మహిళలు, యువతులతో కలిసి ఎమ్మెల్యే బతుకమ్మ పాటలకు స్టెప్పులేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను ప్రజలంతా సంతోషంగా జరుపుకుంటున్నారని అన్నారు.

# భార్యపై రోకలి బండతో దాడి



**చిట్యాల సెప్టెంబర్ 30(పీసీడబ్ల్యు న్యూస్):** చిట్యాల మండలంలోని తిరుమలాపూర్ లో దారుణం చోటుచేసుకుంది. భార్యను రోకలి బండతో కొట్టి చంపిన ఘటన మంగళవారం సాయంత్రం జరిగింది.గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కనుకుంట్ల లింగయ్య ఆయన భార్య ప్రమీల(50) ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో రోకలు బండతో కొట్టి చంపినట్లు గ్రామస్తులు. తెలిపారు. హత్య అనంతరం పరారైపోతున్న లింగయ్య పై పోలీసులకు గ్రామస్తులు సమాచారం అందించారు.హత్యకు గురైన ఆమెకు ఇద్దరు కుమారులు సురేష్ , హరీష్ ఉన్నారు.

# దసరా పండుగ సందర్భంగా ఆశా వర్కర్లకు, పూజారులకు దుస్తులు పంపిణీ చేసిన మాదిరి ప్రిథ్వీరాజ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు డివిజన్ పరిధి లోని ప్రజలకు ప్రభుత్వం ఆదేశించిన విధులు సక్రమంగా నిర్వర్తిస్తూ, నిత్యం సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు,అలాగే భక్తుడికి దేవుడికి మధ్య వారధిగా నిలుస్తూ నిరంతరం సేవలందిస్తున్న పూజారులకు దసరా పండుగ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు, ఎండిఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి పృధ్వీరాజ్. ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ "గర్భిణీ స్త్రీల పౌష్టికాహార లోపం లేకుండా ప్రజలకు ప్రభుత్వం అందించే పథకాలను ఆశా వర్కర్లు నిత్యం చేరవేస్తున్నారు. అదే విధంగా పూజారులు తమ కుటుంబంతో కలసి దేవుడి సేవలో జీవితాన్ని అంకితం చేస్తున్నారు. వీరందరికీ దసరా పండుగ సందర్భంగా కొత్త దుస్తులు అందజేయడం ఆనందంగా ఉంది అని ప్రిథ్వీరాజ్ పేర్కొన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికల్లో యువతకు అధిక సీట్లు కేటాయించి దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించాలి

- క్రియాశీలక రాజకీయాల్లో యువతను భాగస్వామ్యం చేయాలి
- నవభారత్ నిర్మాన్ యువసేన అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ డిమాండ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అతి త్వరలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పార్టీలు యువతకు జెడ్పిటిసిలుగా, ఎంపీటీసిలుగా, సర్పంచులు వార్డు మెంబర్లుగా సీట్లు కేటాయించి వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించాలని నవభారత్ నిర్మాన్ యువసేన అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ డిమాండ్ చేశారు. ప్రస్తుత సమాజంలో రాజకీయాల్లో యువత పాత్ర కీలకంగా మారిందని, అన్ని పార్టీల ఝండాలను, అజెండాలను యువత తమ భుజ స్కందాల పై మోసి ప్రజలవద్దకు తీసుకెళ్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో యువత పాత్ర కీలకమని మెట్టుశ్రీధర్ పేర్కొన్నారు. ఈ ఆధునిక యుగంలో సోషల్ మీడియా ద్వారా అన్ని పార్టీల కార్యకలాపాలను ప్రజల వద్దకు చేర్చడంలో యువత పాత్ర కీలకమని భవిష్యతులో బలమైన నాయకత్వాన్ని దేశానికి అందించడానికి రాజకీయాల్లో యువతకు ప్రాధాన్యత అధికంగా ఇవ్వాలని మెట్టుశ్రీధర్ అభిప్రాయపడటం జరిగింది చదువుకున్న యువతరం రాజకీయాల్లోకి రావడం వల్ల అనేక రాజకీయ సామాజిక అంశాలపై ప్రజలకు సరైన అవగాహన కల్పించే అవకాశం ఉంటుందని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలాగా ఉండి విద్య వైద్యం ఆరోగ్యం ఉపాధి విషయాలలో ఆధునిక సాంకేతికతను జోడించి అభివృద్ధి పథంలో గ్రామాలను యువనాయకత్వం నడిపిస్తుందని మెట్టుశ్రీధర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# పలు అభివృద్ధి పనులకు నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కమిషనర్‌కి వినతిపత్రం అందించిన మెట్టు

## పలు కాలనీలలో పర్యటించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చేరు పరిధిలోని పలు కాలనీల్లో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జోనల్ కమిషనర్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోకేదేని, SE శంకర్ నాయక్ ని కలిసి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాంతినగర్, శ్రీనగర్, ఆల్విన్ కాలనీ, బండ్లగూడ, సాయిరాం నగర్ కాలనీలలో రోడ్ల పరిస్థితి దారుణంగా మారిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమస్య పరిష్కారానికి నూతన సీసీ రోడ్ల నిర్మాణం అత్యవసరమని తెలియజేశారు.మొత్తం రూ.2 కోట్లు 60 లక్షల వ్యయంతో ఈ కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ కోరారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయుధ పూజలో పాల్గొన్న ఎస్పీ పారితోష్ పంకజ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంగళవారం దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా సాయుధ పోలీస్ కార్యాలయంలో ఆయుధ పూజ, మోటర్ వెహికల్ సెక్షన్ లో వాహన పూజలను నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షించడంలో, నేరాలను నియంత్రించడంలో జిల్లా పోలీసులు సఫలీకృతం అవ్వాలని, రానున్న స్థానిక ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకొనేలా దుర్గా మాత కరుణా, కటాక్షాలు జిల్లా పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సంగారెడ్డి అదనపు ఎస్పీ రఘునందన్ రావ్ గారు డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఎ.ఆర్.డియస్పి నరేందర్, ఆర్.ఐ.లు రామరావ్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రావ్, డానియెల్ ఇన్స్పెక్టర్ రమేష్ ఎ.ఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ఒక వరం లాంటిది



**చిట్యాల సెప్టెంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** పేద ప్రజల సంజీవని రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం అని తెల్ల రేషన్ కార్డు ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీం లీడర్ యామంకీ అనిల్ అన్నారు.చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని డ్యూటీ డాక్టర్ క్రాంతి తో కలిసి హాస్పటల్లోని ఆరోగ్యశ్రీ వార్డును సందర్శించారు. రోగులతో మాట్లాడారు. అనంతరం టీం లీడర్ అనిల్ మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో వైద్య సాయం మొత్తాన్ని రూ. 10 లక్షలకు పెంచడం జారెగింది . ఆరోగ్యశ్రీ రికార్డులను పరిశీలించారు. గతంలో 5 లక్షల వరకే ఆరోగ్య భీమా ఉందని ప్రస్తుతం 10 లక్షల పెంచిందన్నారు. దారిద్ర రేఖకు దిగువనగల కుటుంబాలకు ఈ పథకం ఒక వరంగా మారిందని ఈ పథకం ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ప్రభుత్వ ,ప్రైవేటు హాస్పటల్లో ఉచితంగా పొందవచ్చు అని తెలిపారు. ఆరోగ్య మిత్రలు గుర్రపు రాజమౌళి స్వప్న దేవి ఉన్నారు.

# సిగాచీ పరిశ్రమ ఘోర ప్రమాదానికి 90 రోజులు

- మృతి చెందిన 54 మంది కార్మికులకు నివాళులర్పిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ
- ముఖ్యమంత్రి నెలరోజుల్లో కోటి రూపాయల నష్టపరిహారం ఇస్తామని ప్రకటన...
- మిగిలిన 75 లక్షలు నష్టపరిహారం బాధ్యత కుటుంబాలకు ఒకేసారి ఇవ్వాలి..
- సిఐటియు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** సిగాచీ పరిశ్రమ ఘోర ప్రమాదంలో 54 మంది కార్మికులు మృతి చెంది మరో 28 మంది కార్మికులు తీవ్ర గాయాలపాలై క్షతగాత్రులుగా మిగిలిపోయిన ఘటనకు నేటికీ 90 రోజులు అయ్యింది. ఈ సందర్భంగా ఐడిఏ పాశమైలారంలో సిఐటియు ఆధ్వర్యంలో మృతి చెందిన కార్మికులకు నివాళులర్పిస్తూ బాధిత కార్మికుల కుటుంబ సభ్యులు సిఐటియు కార్యకర్తలు క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ స్వయానా రాష్ట్రం ముఖ్యమంత్రి కోటి రూపాయలు నెల రోజుల్లో మృతి చెందిన కార్మిక కుటుంబాలకు నష్టపరియాల అందిస్తామని చెప్పి 90 రోజులైనా ఇంకా పూర్తి నష్టపరిహారం అందలేదని అన్నారు ఒక్కొక్క కార్మికుడికి కేవలం 25 లక్షలు నష్టపరిహారం అందిందని ఇంకా 75 లక్షలు నష్టపరిహారం అందలేదని అన్నారు. తక్షణమే మిగిలిన నష్టపరిహారం ఒకేసారి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి క్షతగాత్రులుగా మిగిలిపోయిన కార్మికులకు పూర్తిస్థాయి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదం నుండి బయటపడిన కార్మికులకు జీతాలు లేక రోడ్డున పడ్డాయని అన్నారు మూడు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు డిప్యూటీ లేబర్ కమిషనర్ వెంటనే స్పందించాలని అన్నారు సిగాచీ యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తుందని అన్నారు.. యాజమాన్యం కార్మికులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సిగాచీ కార్మికుల కుటుంబాలకు సిఐటియు అండగా ఉండి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజు, వెంకటేష్, చంద్రయ్య, శ్రీనివాస్, నగేష్, రమేష్, అన్నాజీ, ప్రభు, బాధిత కార్మిక కుటుంబ సభ్యులు రాందాస్, అన్సారి, తదితరులు పాల్గొన్నారు..

# మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న టెలికం బోర్డు జిల్లా మెంబర్ బైండ్ల కుమార్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అంగరంగ వైభవంగా జరిగేటటువంటి దసరా పండుగ సందర్భంగా మంగళవారం ఉదయం సంగారెడ్డి జిల్లా పటాన్చెరులో గల శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయాల కమిటీ వారి ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ ఎం సపానాదేవ్ నేతృత్వంలో శ్రీశ్రీశ్రీ దేవిశరన్నవరాత్రి ఉత్సవ వేడుకల్లో భాగంగా అమ్మవారు 9వ రోజు దుర్గాదేవి అవతారంలో కొలువు దీరినా అమ్మవారి పూజలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన కుమార్ మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆయురారోగ్యాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు.

# మోత్కూర్‌లో దొంగల హల్ చల్

## అర్ధరాత్రి మూడు ఇళ్లలో చోరీ 2 తులాల బంగారం,డబ్బులు అపహరణ



**యాదాద్రి సెప్టెంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి దొంగలు హల్ చల్ చేశారు.మూడు ఇళ్లలో చోరీకి పాల్పడ్డారు.తాళం వేసి ఊళ్లకు వెళ్లగా దొంగలు తాళాలు పగలగొట్టి ఇళ్లలో చొరబడి బంగారం,నగదు ఎత్తుకెళ్లారు. మున్సిపల్ కేంద్రంలోని సాయిబాబా టెంపుల్ సమీపంలో దంతూరి భాను ఇంట్లో అద్దెకు ఉంటున్న ప్రభుత్వ టీచర్ సైదులు,పి.యాదగిరి ఇళ్లకు తాళాలు వేసి పండక్కి ఊరెళ్ళారు.సోమవారం అర్ధరాత్రి దొంగలు ఆ ఇళ్ల తాళాలు పగులకొట్టి లోనికి చొరబడి సైదులు ఇంట్లో బీరువా పగలగొట్టి 2 తులాల బంగారం,యాదగిరి ఇంట్లో రూ.3 వేల నగదు ఎత్తుకెళ్లారు.ఇంట్లో వస్తువులన్నీ చిందరవందర చేశారు.ఏదైనా సప్పుడు అయితే లేవకుండా ఉండేందుకు పక్కనే ఉన్న ఇంటి ఓనర్ భాను కుటుంబ సభ్యులు బయటకు రాకుండా దొంగలు తలుపు బేడం పెట్టారు.మరికొంత దూరంలోనే ఉన్న కోల అజయ్ ఇంట్లో కూడా దొంగలు పడి రూ.5 వేలు ఎత్తుకెళ్లారు.మంగళవారం ఉదయం తాళాలు వేసిన ఇళ్ల తాళాలు పగలగొట్టి ఉండడంతో దొంగతనం జరిగినట్టు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.మోత్కూర్ పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.క్లూస్ టీమ్ వచ్చి ఆధారాలు సేకరించారు. బాధితులు దొంగతనంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.



